ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :223 శనివారం జూన్ 6 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఏఐపై ప్రపంచ హెచ్చరిక...

## -నియంత్రణ దాటే సాంకేతికత
## -తనను తాను అభివృద్ధి
## -విరామం కోరిన సంస్థలు



జూన్ 5 (డిజైనర్ మనప్రజాప్రతినిధి): ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తున్న కృత్రిమ మేధస్సు సాంకేతికతపై మరోసారి సంచలన హెచ్చరిక వెలువడింది. ప్రముఖ కృత్రిమ మేధస్సు సంస్థ ఆంత్రోపిక్ చేసిన తాజా వ్యాఖ్యలు సాంకేతిక రంగంలో తీవ్ర చర్చకు దారితీశాయి. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు వ్యవస్థలు మనుషుల సహాయం లేకుండానే తమను తాము మరింత శక్తివంతంగా మార్చుకునే స్థాయికి చేరుకునే ప్రమాదం ఉందని సంస్థ హెచ్చరించింది. ప్రస్తుతం ఇది కేవలం సైన్స్ ఫిక్షన్ కథల్లో కనిపించే అంశంలా అనిపించినా, వేగంగా జరుగుతున్న పరిణామాలు ఆ దిశగా ప్రపంచాన్ని తీసుకెళ్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్లాడ్ కృత్రిమ మేధస్సు వ్యవస్థను రూపొందించిన ఆంత్రోపిక్ సంస్థ ప్రకారం, భవిష్యత్తులో ఏఐ తన సామర్థ్యాలను తానే విశ్లేషించుకుని తదుపరి తరం మరింత శక్తివంతమైన నమూనాలను సృష్టించే స్థాయికి చేరవచ్చు. సాంకేతిక భాషలో దీనిని "రికర్సివ్ సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్"గా పిలుస్తారు. ఒక వ్యవస్థ తన పనితీరును మెరుగుపరుచుకుంటూ మరింత తెలివైన వ్యవస్థలను రూపొందించే పరిస్థితి ఏర్పడితే, మానవ నియంత్రణకు కొత్త సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని సంస్థ పేర్కొంది. ప్రస్తుతం తమ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రక్రియలో గణనీయమైన భాగం కృత్రిమ మేధస్సు ద్వారానే జరుగుతోందని ఆంత్రోపిక్ వెల్లడించింది. కోడింగ్, విశ్లేషణ, సాంకేతిక సమస్యల పరిష్కారంలో ఏఐ పాత్ర రోజురోజుకూ పెరుగుతోందని తెలిపింది. దీనివల్ల ఉత్పాదకత పెరుగుతున్నప్పటికీ, భవిష్యత్తులో ఈ వ్యవస్థలు ఎంత వేగంగా అభివృద్ధి చెందుతాయో అంచనా వేయడం కష్టంగా మారుతోందని పేర్కొంది. వైద్యం, శాస్త్ర పరిశోధనలు, విద్య, పరిశ్రమల అభివృద్ధికి కృత్రిమ మేధస్సు అపార అవకాశాలను అందిస్తున్నప్పటికీ, భద్రతా అంశాలను విస్మరించరాదని సంస్థ హెచ్చరించింది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న వేగంతో పోలిస్తే భద్రతా పరిశోధనలు వెనుకబడుతున్నాయని పేర్కొంది. అందుకే ప్రపంచంలోని ప్రధాన సాంకేతిక సంస్థలు కలిసి కృత్రిమ మేధస్సు అభివృద్ధి వేగాన్ని తాత్కాలికంగా నియంత్రించే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయితే ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తీవ్రమైన పోటీ నెలకొన్న ఈ రంగంలో అన్ని సంస్థలు ఒకేసారి పరిశోధనలను తగ్గించడం లేదా నిలిపివేయడం సాధ్యమేనా అనే సందేహాలు ఉన్నాయి. కొన్ని దేశాలు, సంస్థలు సాంకేతిక ఆధిపత్యం కోసం పోటీపడుతున్న నేపథ్యంలో అలాంటి నిర్ణయం అమలు కావడం కష్టమని పలువురు నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు భద్రతను విస్మరిస్తే భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కృత్రిమ మేధస్సు మానవ చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక విప్లవంగా మారుతున్న తరుణంలో దాని ప్రయోజనాలు, ప్రమాదాలపై సమతుల్య దృష్టి అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవైపు ఆరోగ్యం, విద్య, పరిశ్రమలకు కొత్త అవకాశాలు తెరుస్తున్న ఈ సాంకేతికత, మరోవైపు నియంత్రణ, భద్రత, నైతికత వంటి కీలక ప్రశ్నలను కూడా ముందుకు తెస్తోంది. అందువల్ల ఏఐ భవిష్యత్తు కేవలం సాంకేతిక రంగానికే కాకుండా మొత్తం మానవ సమాజానికి సంబంధించిన అత్యంత కీలక అంశంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అమీర్‌పేట్ అగ్నిప్రమాదంపై కవిత ఆగ్రహం



## -బాధితులను పరామర్శించిన కవిత
## -అధికారుల నిర్లక్ష్యమే కారణం
## -నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, జూన్ 5 (మనప్రజాప్రతినిధి): అమీర్‌పేట్‌లోని మైత్రివనం ఎదురుగా ఇటీవల అగ్నిప్రమాదం చోటుచేసుకున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత సందర్శించారు. ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు తమకు గత కొంతకాలంగా ప్రమాద సూచనలు కనిపిస్తున్నాయని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవితకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కల్వకుంట్ల కవిత, ఈ అగ్నిప్రమాదం అనూహ్యంగా జరిగిన ఘటన కాదని అన్నారు. భవనం వెనుక భాగంలో ఉన్న మెస్ కారణంగా గతంలో కూడా షార్ట్‌సర్క్యూట్ ఘటనలు జరిగినట్లు బాధితులు తెలిపారని చెప్పారు. అగ్నిప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని మూడు నెలలుగా సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని కవిత విమర్శించారు. ప్రమాదం వల్ల సుమారు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. వ్యాపారుల జీవితాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత కూడా అగ్నిమాపక వాహనాలు గంటకు పైగా ఆలస్యంగా చేరుకోవడం అత్యంత దురదృష్టకరమని ఆమె అన్నారు. సరైన సమయంలో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని ఉంటే నష్టం చాలా వరకు తగ్గించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన దుకాణాల యజమానుల వద్ద అన్ని అనుమతులు, నిరభ్యంతర ధ్రువపత్రాలు ఉన్నాయని కవిత తెలిపారు. నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. అధికార యంత్రాంగం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది వేసవిలో అగ్నిప్రమాదాలు నివారించేందుకు కొన్ని చర్యలు చేపట్టినప్పటికీ మరింత అప్రమత్తత అవసరమని కవిత పేర్కొన్నారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదని, అయితే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నగరంలోని వాణిజ్య సముదాయాలు, భారీ భవనాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆక్సిజన్ పార్క్ లో మొక్కలు నాటిన మంత్రి పొన్నం



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్టు విలువ తెలుసా అనే పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.మొక్కలు నాటి సంరక్షించాలని ప్రతిజ్ఞ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ లిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం లాంచనంగా ప్రారంభించామన్నారు .ప్రపంచమే కుగ్రామంగా మారుతున్న వేళ పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటాలి.మొక్కలు నాటడం కార్యక్రమంగా కాదు మన జీవితంలో భాగస్వామ్యం కావాలి .దిల్లీలో కాలుష్యంతో నివసించే పరిస్థితి లేదు.తెలంగాణ లో అలాంటి పరిస్తితి రాకుండా ముఖ్యమంత్రి ఈవి పాలసీ తీసుకొచ్చారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సున్నా టాక్స్ అమలు చేస్తున్నాం..మొక్కలు నాటడానికి అన్ని గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాసిన్నటు తెలియజేయడం జరిగింది.ప్రజలందరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి..ఒకప్పుడు ఎక్కడ చూసినా పండ్ల మొక్కలు ఉండేవి..ఇప్పుడు లేకపోవడం వల్ల కోతులు గ్రామాల్లోకి వచ్చి ఇబ్బందులు పెడుతున్నాయి.రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలి.ఎక్కడ ప్రభుత్వం స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలి.ప్రభుత్వం గీతా కార్మికుల కోసం కాటమయ్య రక్షణ కవచాలు ఇచ్చేటప్పుడు తాటి చెట్లు ఈత చెట్లు నాటిస్తోంది .గత సంవత్సరం అటెండర్ నుండి మొదలు జిల్లా కలెక్టర్ వరకు ఒకే రోజు మొక్కలు నాటారు.. అలాంటి కార్యక్రమం తీసుకోవాలి..పర్యావరణాన్ని కాపాడడానికి ప్రకృతి రక్షించడానికి మనం పని చేయాలి పర్యావరణాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయడం కాదు పాటించాలి.గ్రామాల్లో మొక్కలు నాటడం లో ఒక కాంపిటీషన్ క్రియేట్ చేయండి.. మంచిగా మొక్కలు నాటిన గ్రామాల్లో సర్పంచ్ లను అభినందించండి..లిమెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతు పర్యావరణం దెబ్బ తినడంతో రాను రాను ఆక్సిజన్ సిలిండర్లను బ్యాగులల్లో పెట్టుకుని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది.ప్లాస్టిక్ వాడ మూలంగా క్యాన్సర్ వేగంగా వ్యాపిస్తుంది. ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాపిస్తుంది.ధైనందిత జీవితంలో ప్లాస్టిక్ వాడకంలో నిరోధించాలి. ప్లాస్టిక్ నిషేధం ఇంటి నుండే ప్రారంభం కావాలి.జనాభా కు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా పచ్చదనం కూడా పెరగాల్సిన అవసరం ఉంది.మొక్కలు పెంచే కార్యక్రమం ఉద్యమంల తీసుకురావాలి.సాయిల్ హెల్త్ కార్డు వలన భూసారాన్ని పరీక్షించి భూమికి మేలు చేసే చర్యలు తీసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సాయి హెల్త్ కార్డులు రైతులందరికీ అందాల చూడాలి. పంట మార్పిడి చేయాలి మిల్లెట్స్, పప్పు, నూనె దినుసులు పండించారు.మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు వెళ్లే జాతీయ రహదారిపై ఈ సంవత్సరం ఒక లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నాము. దానిలో భాగంగా ముందుగా భూంపల్లి- అక్బర్పేట్ క్రాస్ రోడ్ నుండి సిద్దిపేట వరకు జాతీయ రహదారికి ఇరువైపులా 20వేల మొక్కలను ఈ నెలలో నాటేందుకు జిల్లా అధికార యంత్రం ద్వారా చర్యలు తీసుకుంటున్నాం.జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతు పంచభూతాలు పర్యావరణంతో ముడిపడి ఉన్నాయి. పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా 33 శాతం పచ్చదనాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరం జిల్లాలో 22 లక్షల మొక్కలను వనమహోత్సవం కార్యక్రమం ద్వారా నాటి సంరక్షించడం జరిగింది.ఈ సంవత్సరం 17 లక్షల మొక్కలు జిల్లా వ్యాప్తంగా నాటేందుకు నర్సరీలలో మొక్కలను వృద్ధి చేయడం జరిగింది. మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నితో పాటు ప్రతి ఒక్కరికి ఉంది. పర్యావరణం సమతుల్యంగా ఉంటేనే జీవకోటి బతుకుతుంది.ఆవు ఆధారిత వ్యవసాయం చేయాలి. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులు పర్యావరణం మరియు మొక్కల పెంపకం పై పాడిన పాటలు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా అటవీ శాఖ అధికారి సంధ్యారాణి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, స్థానిక సర్పంచ్ బాలరాజు, మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్, ఉప సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపరి స్వామి, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆశా వర్కర్ కవిత, గోపరి అర్జున్, వెలుపుల రాజయ్య, పెద్దోళ్ల అంజయ్య, బోడోళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని కన్నీటి కథలు

**-నవ్వుల వెనుక వేదన**

**-మౌనంగా మిగిలే బాధలు**

**-ఉద్యోగ ఒత్తిళ్లు, ఆర్థిక సమస్యలు**



జూన్ 5 (మనప్రజాప్రతినిధి): మనిషి జీవితంలో కనిపించే విజయాలు, ఆనందాలు, చిరునవ్వుల కంటే కనిపించని బాధలే ఎక్కువగా ఉంటాయి. నేటి సమాజంలో బయటకు నవ్వుతూ కనిపించే ఎంతో మంది లోపల తీవ్ర ఆవేదనతో జీవిస్తున్నారు. ఉద్యోగ ఒత్తిళ్లు, ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, భవిష్యత్తుపై భయాలు, సంబంధాల్లో దూరాలు అనేక మందిని మానసికంగా కుంగదీస్తున్నాయి. అయితే ఈ బాధలు చాలా సందర్భాల్లో బయటకు రావడం లేదు. అందరి ముందు ధైర్యంగా కనిపించే వ్యక్తులు కూడా ఒంటరిగా ఉన్నప్పుడు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అందుకే ప్రతి మనిషి జీవితంలో ఒక కనిపించని కన్నీటి కథ ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆధునిక జీవనశైలి మనుషులను సాంకేతికంగా దగ్గర చేసినా భావోద్వేగపరంగా దూరం చేస్తోంది. ఒకే ఇంట్లో నివసించే కుటుంబ సభ్యులు కూడా గంటల తరబడి ఒకరితో ఒకరు మాట్లాడుకునే పరిస్థితి తగ్గిపోయింది. ప్రతి ఒక్కరూ తమ తమ ఫోన్లు, పనులు, బాధ్యతలలో నిమగ్నమైపోతున్నారు. దీంతో మనసులోని బాధలను పంచుకునే అవకాశం క్రమంగా తగ్గిపోతోంది. ఒకప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు కష్టసమయంలో అండగా నిలిచేవారు. ఇప్పుడు చాలామంది తమ సమస్యలను తమలో తాము దాచుకుని మౌనంగా బాధపడుతున్నారు. ఈ మౌనం అనేక సందర్భాల్లో మరింత ప్రమాదకరంగా మారుతోంది.యువత పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. చదువులో రాణించాలి, మంచి ఉద్యోగం సంపాదించాలి, జీవితంలో విజయం సాధించాలి అనే ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోంది. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో ఇతరుల విజయాలు చూసి తమ జీవితాలను పోల్చుకునే అలవాటు కూడా పెరిగింది. ఫలితంగా అసంతృప్తి, ఆత్మన్యూనత భావం, నిరాశ వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయి. బయటకు ఉత్సాహంగా కనిపించే అనేక మంది యువకులు లోపల తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వారి బాధలను గుర్తించే వారు లేకపోవడం మరింత విషాదకరం.వృద్ధులు, మహిళలు, చిన్నారులు కూడా తమ తమ స్థాయిలో ఎన్నో మౌన వేదనలను అనుభవిస్తున్నారు. జీవితమంతా కుటుంబం కోసం శ్రమించిన వృద్ధులు చివరికి ఒంటరితనంతో కాలం గడుపుతున్నారు. కుటుంబ బాధ్యతల మధ్య మహిళలు తమ భావోద్వేగాలను అణచివేస్తున్నారు. చిన్నారులు చదువుల ఒత్తిడి, పోటీ ప్రపంచ భయాలతో బాల్యాన్ని కోల్పోతున్నారు. వీరందరి కళ్లలో కనిపించని కన్నీళ్లు ఉన్నాయి. సమాజం వారి సమస్యలను వినడానికి, అర్థం చేసుకోవడానికి మరింత సున్నితంగా మారాల్సిన అవసరం ఉంది.కనిపించని కన్నీటి కథలకు ముగింపు పలకడానికి మానవ సంబంధాలను బలోపేతం చేయడం అత్యంత అవసరం. ఒక మంచి మాట, ఒక ఆత్మీయ పలకరింపు, కొంత సమయం కేటాయించడం ఎవరికైనా కొత్త ఆశను అందించగలదు. బాధలో ఉన్న వారిని విమర్శించడం కంటే వారి మాటలను వినడం ముఖ్యమైంది. ప్రతి మనిషి నవ్వు వెనుక ఒక పోరాటం ఉండొచ్చని గుర్తుంచుకుంటే సమాజం మరింత మానవీయంగా మారుతుంది. మన చుట్టూ ఉన్న వారి మనసులను అర్థం చేసుకునే ప్రయత్నం పెరిగితేనే కనిపించని కన్నీటి కథలు క్రమంగా ఆశల కథలుగా మారగలవు.

## జర్నలిస్టు అక్రిడేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయండి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా:టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయతీ నిర్ధిష్ట అమలుకు డిమాండ్.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటి సమావేశం శుక్రవారం కాప్రా సర్కిల్ కమలానగర్ కమ్యూనిటీ భవనంలో జరిగింది. జిల్లా అద్యక్ష్యుడు మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు ఎస్ కె సలీమా, గుమ్మడి హరి ప్రసాద్ హాజయ్యారు.ఈ సందర్బంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అక్రిడేషన్ల పంపిణి కార్యక్రమం వేగవంతం చేయాలని హెల్త్ కార్డులు, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయతీలకు సంబంధించి ప్రభుత్వ ఉతర్వులు అమలు చేయాలని కోరారు.దీర్ఘకాల ఆకాంక్షగా ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో వందలాది సంఖ్యలో ఉన్న జర్నలిస్టులు కుటుంబాలకు ఫెడరేషన్ అన్ని విధాల అండగా ఉంటదని జిల్లా కార్యదర్శి బానోత్ రవి నాయక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్ష్యులు గుమ్మడి రోజారాణి, సింగం రాజు,అంబాల విష్ణు, సత్యనారయణ,ఉస్సేన్, సహదేవ్, దుర్గాప్రసాద్ మెహన్ రెడ్డి, రజనికాంత్, అరుణ్ కుమార్, నరసింహ, తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన హౌసింగ్ మరియు రెవెన్యూ శాఖల పరిధిలో ఉన్న పలు అభివృద్ధి, ప్రజా సమస్యల అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు గృహ వసతి కల్పన, పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత అంశాలు,రెవెన్యూ సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన వినతులపై మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం మంత్రి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ జవహర్ నగర్ ముస్లీంలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ కోరుతూ జవహర్ నగర్ ముస్లీం కమిటీ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దుర్మార్గమైన మాటలు మాట్లాడటం తగదని, మత విద్వేశాలను రెచ్చగొట్టేలా చేస్తున్న రాజాసింగ్ పై కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించిన జవహర్ నగర్ పోలీసులు విచారణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రఫిక్, మతిన్, అహ్మద్ పాషా, అలీ, అక్రమ్, ఆఫ్రోజ్, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.




## ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొక్కలు నాటిన డిప్యూటీ కమిషనర్ రామలింగం




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కీసర సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వార్డు నందు ఫార్చున్ ఎవెన్యూ పార్క్ నందు డిప్యూటి కమీషనర్ జి.రామలింగం మొక్కలు నాటడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో యుబిడి డిడి శ్రీధర్ రావు,మేనేజర్ అనిల్ కుమార్ ,యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ నిరుపమ ,డిప్యూటి మేనేజర్ దుర్గ మరియు మహిళా సంఘాల వారు పాల్గొనడం జరిగినది.

## పాలమూరుకు జలకళ తెస్తాం సీఎం

కొత్తూరు, జూన్ 5 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పచ్చని పంటలతో కళకళలాడే ప్రాంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలోని సాగు, తాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. గత రెండు రోజులుగా పాలమూరు ప్రాంతంలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద మీడియాతో మాట్లాడారు.పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, జూరాల, కోయిల్ సాగర్ వంటి కీలక ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో వ్యవసాయ రంగం పూర్తిగా రూపాంతరం చెందుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్లక్ష్యం జరిగిందని, భూసేకరణ పూర్తి చేయకుండా పంపులు, లిఫ్టులు, ఇతర పనులపై భారీగా నిధులు ఖర్చు చేశారని విమర్శించారు. దీంతో అనేక ప్రాజెక్టులు మధ్యలోనే నిలిచిపోయాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపులతో పాటు కొత్తగా ప్రాజెక్టుల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అందులో గణనీయమైన నిధులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులకే కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.ప్రాజెక్టుల పూర్తి కోసం ఇంకా సుమారు నాలుగు వేల ఎకరాల భూసేకరణ అవసరమని ముఖ్యమంత్రి వివరించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే రైతులు కోరుతున్న ధర కంటే అధికంగా చెల్లించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారిందని, దానిని త్వరగా అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టుల పనులను గరిష్ట స్థాయిలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పంప్ హౌస్‌లు, లిఫ్టులు,

## మండల పరిధిలోనీ ఆల్మస్ పూర్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ



మనప్రజాప్రతినిధి.అక్బర్ పేట్ భూంపల్లి మండల్.సిద్దిపేట జిల్లా.మండల పరిధిలోనీ ఆల్మస్ పూర్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ మీరపురం పద్మమల్లేశం.(ప్లాస్టిక్ వద్దు పచ్చటి మోతుక ఇస్తారకులు ముద్దు) ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని , గ్రామ సర్పంచ్ పద్మమల్లేశం , ఉప సర్పంచ్ గుజ్జుల చంద్రం, వార్డుమెంబెర్స్ బండారు దుర్గవ్వ , మండల నర్సిములు, పోచమైన పద్మ, వంగ నర్సింహారెడ్డి, బండారు కనకయ్య,ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మీరపురం పద్మమల్లేశం మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని అన్నారు.పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఆశవర్కర్ ఇందిర,పంచాయతీ కార్యదర్శి (ఇంచార్జి చంద్రం) , ఫీల్డ్ అసిస్టెంట్ గోరిమిండ్ల మహేష్ ,పి నర్సయ్య, మండల యాదయ్య, గోరిమిండ్ల మైసమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు వాటర్ మెన్ శ్రీనివాస్, సపయి రాజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల సంఘ ఎన్నికలకు మార్గం

హైదరాబాద్, జూన్ 5 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని డీజీపీ సి.వి. ఆనంద్ అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బందికి ప్రజాస్వామ్యబద్ధమైన ప్రాతినిధ్యం ఉండటం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు.పోలీసు అధికారుల సంఘానికి చివరిసారిగా 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగాయి. అనంతరం 2014లో రాష్ట్ర విభజన, జిల్లాల పునర్వ్యవస్థీకరణ, జీవో 317 ప్రకారం ఉద్యోగుల బదిలీలు, ఇటీవల మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్ల ఏర్పాటు వంటి పరిపాలనా మార్పుల కారణంగా ఎన్నికల ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది.దశాబ్దానికి పైగా ఎన్నికలు జరగకపోవడంతో సంఘ కార్యకలాపాలపై ప్రభావం పడిందని అధికారులు పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారంలో సంఘం కీలక పాత్ర పోషిస్తుందని గుర్తు చేసిన డీజీపీ,

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడుచర్లనందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో పాఠశాల "ఎకో క్లబ్‌లి మరియు "యంగ్ ఎర్త్ లీడర్స్"విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు పాఠశాల 'మదర్ ట్రీ 'వద్ద పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి ప్రతి సంవత్సరం 5 మొక్కలు నాటి సంరక్షించాలని,నీటి వృధా అరికట్టాలని,చెత్తాచెదార వ్యర్థాలను రీసైక్లింగ్ ద్వారా వనరులుగా ఉపయోగించవచ్చని,ప్లాస్టిక్ రహిత వస్తువులను,ప్రయాణాలు తదితర సందర్భాల్లో స్టీల్ బాటిళ్లను మంచినీటికై ఉపయోగించాలని,ఇంధన వనరులు పెట్రోలు,విద్యుత్తు మొదలగునవి ఆదా చేయడం,కనీసంవారంలో ఒకరోజు సెల్ ఫోన్ ఉపయోగించకుండా ఉండటం వల్ల పర్యావరణానికి హితము చేకూర్చిన వాళ్ళమవుతామన్నారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చిలకరాజు శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఎన్ నరసింహారావుఎం యాదగిరి వి శ్రీనివాసరావు చంద్రశేఖర్ రెడ్డి గురునాథం వెంకటేశ్వర్లు సందీప్ తదితరులు పాల్గొన్నారు

# చేర్యాల కోర్టు ఆవరణలో జాతీయ వనమహోత్సవం కార్యక్రమం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జాతీయ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు చేర్యాల కోర్టు ఆవరణ లో జడ్జి బానోతు శ్రీరామ్,మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మరియు మొక్కలను నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మరియు పోలీస్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మర్మాముల గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ కార్యక్రమం




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం,మర్మాముల గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ ఘనపూర్ మేడ్చల్ వారు గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్,ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఇట్టి హెల్త్ క్యాంపుకు గ్రామ ప్రజలు సుమారుగా వంద మంది ఓపీలుగా,బీపీ, షుగర్,ఇతరత్రా సేవలను వినియోగించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బత్తిని సిద్ధులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలేటి విష్ణు,గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్కూరి కిషన్,మెడిసిటీ హాస్పిటల్ ఇంచార్జ్ వెంకటాద్రి,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జానాలదిన్న గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) జాతీయ జెండా పండుగ పర్యావరణ దినోత్సవాన్ని జరపాలని సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక జానాలదిన్న గ్రామపంచాయతీ పరిధిలో లి మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి అభివృద్ధి పేరుతో ప్రకృతిని దూరం చేస్తూ కాలుష్యన్ని ,పెంచుతూ అటవీ సంపద, దూరం చేస్తూ ఎండిపోతున్న జల వనరులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు ప్రపంచానికే పెను సవాలుగా మారయని చెట్లు లేకపోతే మనిషికి మనుగడా లేదనిపర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా భావించి ముందుకు రావాలని . భావితరాలకు మంచి భవిష్యత్తును అందించే విధంగా అవగాహన కల్పించాలని మన అవసరాల కోసం ప్రకృతిని ఉపయోగించుకోవచ్చు, కానీ మన స్వార్థం కోసం దానిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదాని .ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని చెట్లను కాపాడలని ఒక నీటిని వృధా చేయరాదాని ఒక పచ్చని భవిష్యత్తుకు పునాది వేయలని భవిష్యత్ తరాల నుంచి మనం అరువు తీసుకున్న అమూల్యమైన బాధ్యత అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వర్యా నాయక్ ఉప సర్పంచ్ కృష్ణ రెడ్డి వార్డు అంగన్వాడీ టీచర్ కవిత ఆయా జయమ్మ ఆశ వర్క లు శ్వేత కావ్య తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రైతు-కూలీ సంఘం పిలుపు



మన ప్రజప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 5:తు-కూలీ సంఘం (ఆర్‌సీఎస్) రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 9, 10 తేదీలలో హైదరాబాద్‌లోని కాచిగూడ తుల్జా భవన్‌లో జరగనున్న రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనాల స్వామి, ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి సూరంపల్లి మహేందర్ మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రైతు ఆత్మహత్యల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు పెరుగుతున్నప్పటికీ రైతులకు సరైన ఆదాయం లభించడం లేదని, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధ హామీ కల్పించాలని కోరారు. రైతు, కూలీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రైతు-కూలీ సంఘం నాయకులు మేకల రాములు, ఎల్లం, కొట్టాల రమేష్, గౌస్, మల్లేష్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' తనిఖీలు..



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌జాతీయ రహదారి వెంట హోటల్స్, దాబాలు, విద్యాసంస్థల్లో తనిఖీలు.జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది శు క్రవారం రోజు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్సై తెలిపారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాల నిర్మూలన, గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో పట్టణ కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, జాతీయ రహదారి వెంట హోటల్స్ దాబాలు, పాన్ డబ్బాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు అండగా దొమ్మాట సర్పంచ్ అంజయ్య... రోజూ చల్లటి నీరు, మజ్జిగ పంపిణీ



(మన ప్రజా ప్రతినిధి జూన్ 05):దొమ్మాట గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పనులు ప్రారంభమైన రోజు నుండి ఈ రోజు వరకు కూలీలకు ప్రతిరోజూ చల్లటి తాగునీరు (కూల్ వాటర్) అందిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దేవిగారి అంజయ్య తెలిపారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య సంరక్షణ కోసం మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి నీటిని నిరంతరం అందిస్తున్నామని, ఉపాధి హామీ పనులు పూర్తయ్యేంత వరకు ఈ ఏర్పాట్లు కొనసాగిస్తామని సర్పంచ్ అంజయ్య పేర్కొన్నారు. కూలీల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ఎంపీడీఓ చిన్న రెడ్డి



మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ చేగుంట జూన్ 05: చేగుంట పట్టణ కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీడీఓ చిన్న రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని అన్నారు.పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ రియాజోద్దీన్, ఎంపీవో ప్రకాష్, విజయకుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ జాడ్ మా కే నామ్ కార్యక్రమం లో మొక్కను నాటిన సర్పంచ్ ప్రవళిక రమేష్



మన ప్రజ ప్రతినిధి తెలుగు దీని పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 5:పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేగుంట మండల పరిధిలో గల సోమ్లా తండాలో శు క్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు "ఏక్ జాడ్ మా కే నామ్ "(అమ్మ పేరుతో ఒక మొక్క )కార్యక్రమం సోమ్లా తాండ సర్పంచ్ పాలక వర్గం పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ పురావిధుల్లో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో సోమ్లా తాండ సర్పంచ్ ప్రవళిక రమేష్ మాట్లాడుతూ చెట్లను నాటడం వలన సకాలంలో వర్షాలు కురుస్తాయి మానవ జీవన శైలిలో అతి ముఖ్యమైనవి ఆక్సిజన్ అది కూడా మనకు చెట్ల నుండే లభిస్తుందని, పర్యావరాణి కాపాడే బాధ్యత జూతీఖు-ఝిశ్రీఖబ పట్ల ఉండాలని అన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రవళిక రమేష్,ఉపసర్పంచ్ రేణుక రవీందర్, సెక్రటరీ కుమార్ వార్డ్ సభ్యులు సంధ్య గొంలి శుభాష్ సాయిబాబా, భూలి హరిలాల్, గేని, పాల్గొన్నారు

## పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత
### బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్



మనప్రజాప్రతినిధి//మనకొండూరుతేదీ 05 జూన్:ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో మానకొండూర్ బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి మనకు అమూల్యమైన వరంమని,చెట్లు, నీరు, గాలి ,వంటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రహీంఖాన్ పేట 292,293 బూతులలో గ్రామ ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మన వంతు కృషి చేస్తూ, భావి తరాలకు స్వచ్ఛమైన హరిత భవిష్యత్తును అందిద్దామన్నారు. ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారమని, అడవుల నరికివేతను అడ్డుకుందాం.. పచ్చదనం పెంచి పర్యావరణాన్ని రక్షించుకుందామని పేర్కొన్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని సాయి గౌడు, బొల్లం రాజు, జెట్టి హరికృష్ణ, జెట్టి రాజు, జెట్టి రామస్వామి, చక్రాల దుర్గయ్య, తాడూరి కనకయ్య, తొత్తుల ఎల్లయ్య, కంతం అజయ్ బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ దినోత్సవం మొక్కలు నాటిన విటల్ నాయక్, స్వర్ణరాజ్




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా:పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షుడు కోబారినోరి నాగశషు గారితో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరికి పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.డిఎల్ఆర్ ఎంక్లేవ్ కాలనీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు.మొక్కలు పర్యావరణ సమతుల్యానికి దోహధపడతాయని, ప్రతీ పౌరుడు మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్, శివమణి ,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, వినయ్, మనోజ్ కుమార్,యూబిడి వింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ జి అజయ్ కుమార్, శ్రీచక్ర కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జార్జ్ పెలెక్స్, డా సురేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## సుబ్బారావు మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరనిలోటు






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి, అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ.మానవహక్కుల వేదిక (హెచ్.ఆర్.ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు ఉపాధ్యాయులు అయిన పి.సుబ్బారావు (92) సార్ మృతి మానవ హక్కుల ఉద్యమానికి తీరనిలోటు అని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి, అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ నేడొక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్-4, 2026, గురువారం రోజు ఉమ్మడి నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్, శాంతినగర్ కు చెందిన హెచ్ఆర్ఎఫ్ నాయకులు సుబ్బారావు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి చేసిందని అన్నారు. వారి మృతికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. వృత్తిరిత్యా ఉపాధ్యాయుడైన సుబ్బారావు వృద్ధాప్యంలో కూడ పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు పరితపించేవారని అన్నారు. విద్యార్థులలో సామాజిక స్పృహను కలిగించి, శాస్త్రీయ, హేతుబద్ధమైన జీవితమే, సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని బోదించిన సుబ్బారావు ఆదర్శవంతమైన విలువలతో జీవించారని కొనియాడారు. పౌరహక్కుల సంఘం నుండి, మానవహక్కుల వేదిక వ్యవస్థాపకుల్లో ఒకరిగా నిలిచి, బాలగోపాల్ తో కలిసి రాజ్యాహింసకు వ్యతిరేకంగా అనేక నిజనిర్ధారణ కమిటీలలో పనిచేసి, మిర్యాలగూడ కేంద్రంగా చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఎంతోమంది విద్యార్థి, యువకులను ప్రజా పోరాటాలవైపు నిలబెట్టి, అణగారిన హక్కుల గొంతుకగా నిలిచారని అన్నారు. దోపిడీ, పీడన, అన్యాయాలను ప్రశ్నించడమేగాక, సామాన్యులకు న్యాయం అందేవరకు రాజీలేని పోరాట మనస్థత్వం సుబ్బారావుది అని గుర్తుచేశారు. కుల, మతతత్వాలు మానవ మనుగడకు పెను ప్రమాదంగా గుర్తించేవారని, పర్యావరణం, జీవరాశు ల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న బడాకార్పోరేట్ విధానాలను తీవ్రంగా ఎండగట్టేవారని గుర్తుచేశారు. ఇలాంటి వ్యక్తిత్వం కలిగిన సుబ్బారావు జీవితం ఎందరికో మార్గదర్శకం అని షేక్ షావలి, బుద్ధ సత్యనారాయణ గుర్తుచేశారు.